పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నిరసన

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ) : రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా జడ్జిపై నేరస్తుడు బహిరంగంగా కోర్టులో దాడిచేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం నాంపల్లి కోర్టులకు చెందిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ న్యాయమూర్తుల సంఘం అధ్యక్షుడు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కె.ప్రభాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి అదనపు జిల్లా జడ్జి కె.మురళీమోహన్, ఉపాధ్యక్షులు జడ్జిలు సుదర్శన్, శ్రీవాణి ఖండించారు. కేసు విచారణ జరుపుతున్న మహిళా జడ్జిపై నిందితుడు దాడి చేయడంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా జడ్జిపై జరిగిన ఈ దారుణమైన దాడిని తెలంగాణ న్యాయమూర్తుల సంఘం తీవ్రంగా పరిగణించిందన్నారు. కరుడుగట్టిన నేరస్థుల కేసులు నిత్యం విచారించే జ్యూడీషియల్ అధికారుల (జడ్జిలు) భద్రత కోసం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఇటీవలే హత్యాయత్నం కేసులో ఆ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించడం జరిగిందని, ఆదే నిందితుడికి చెందిన మరో కేసును విచారిస్తున్న సమయంలో నిందితుడు అకస్మాత్తుగా ఓపెన్ కోర్టులో మహిళా జడ్జిపై దాడి చేయడం శోచనీయమన్నారు. శిక్షలు ఖరారు చేసినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని జడ్జిని, ఆమె కుటుంబ సభ్యులను నిందితుడు బెదిరించడం అభ్యంతరకరమని తెలిపారు. భవిష్యత్తులో భయం లేకుండా విధులను నిర్వర్తించేందుకు సురక్షితమైన వాతావరణం ఉండేలా భద్రత కల్పించాలని ఉన్నత న్యాయమూర్తులకు విన్నవించారు. తెలంగాణ హైకోర్టు మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని న్యాయాధికారులందరూ ఇలాంటి దుశ్చర్యలకు, దాడులకు భయపడకుండా అత్యంత అంకితభావంతో విధులను నిర్వహించాలని న్యాయమూర్తుల సంఘం భరోసా ఇస్తున్నట్టు హామీ ఇచ్చారు.

పోలీసుల విచారణలో విస్తుపోయే వీడియోలు

- వందలాది మంది అమ్మాయిల వీడియోలు
- నోరు మెదపని మస్తాన్‌సాయి..
- ఒక్కో ఫోల్డర్‌కు..ఒక్కో పేరు.. ఆడియో, వీడియో, స్క్రీన్ రికార్డింగ్ పోల్డర్లు
- ఎన్‌బీపీ అధికారుల సమక్షంలో కొనసాగుతున్న విచారణ

మణికొండ, ఫిబ్రవరి 14 : డ్రగ్స్, అమ్మాయిల వీడియోల హార్డ్ డిస్కులతో పోలీసులకు దొరికి తీవ్ర సంచలనం రేపిన మస్తాన్‌సాయి కేసులో పోలీసుల విచారణ సాగుతున్నది. కోర్టు అనుమతితో ఇటీవల కస్టడీకి తీసుకున్న పోలీసులు శుక్రవారం నార్కోటిక్ డైరెక్టర్ హరిశ్చంద్రారెడ్డి సమక్షంలో మస్తాన్‌సాయికి అనేక కోణాల్లో ప్రశ్నలు సంధించారు. కాగా మస్తాన్ రెండు గంటల పాటు నోరు మెదపకుండా నిశ్శబ్దంగా ఉన్నట్టు తెలిసింది. ల్యాప్‌టాప్‌తో హార్డ్ డిస్క్‌ను తెరిచి చూపించగా అందులో ఉన్నవన్నీ తన వ్యక్తిగత వీడియోలని చెప్పినట్టు సమాచారం. దాదాపు రెండొందల మంది అమ్మాయిల న్యూడ్ వీడియోలను హార్డ్‌డిస్క్‌లో ఒక్కొక్కరికి ఒక్కో ఫోల్డర్‌ను పెట్టి వారి పేర్లతో ఫోల్డర్ పేరును పెట్టాడని, అమ్మాయిలపై అత్యాచారం చేసే సమయంలోనూ వీడియోలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మస్తాన్‌సాయి ఓ డ్రగ్ అడిక్ట్‌తో పాటు సెక్స్ అడిక్టర్‌గా పోలీసులు విచారణలో తేలినట్లు సమాచారం. అదేవిధంగా ఆడియో, వీడియో, స్క్రీన్ రికార్డింగ్ అంటూ పోల్డర్లు తన హార్డ్ డిస్క్‌లో పెట్టుకున్నట్లు తెలిసింది. ఆడియో, వీడియో, స్క్రీన్ రికార్డింగ్ అంటూ ఫోల్డర్లు పేర్లున్నట్లు గుర్తించారు. హార్డ్ డిస్క్‌లో వాట్సాప్ చాట్ వివరాలు పొందేందుకు చేసేందుకు పోలీసులు ఉన్నతాధికారుల నుంచి అనుమతి కోరుతామని తెలిపారు.

సినిమా, రాజకీయ, సంపన్న కుటుంబాల అమ్మాయిలే టార్గెట్‌గా....

డ్రగ్స్ అడిక్టర్ మస్తాన్‌సాయి హార్డ్ డిస్క్‌లో నగరంలోనే అనేకమంది సంపన్న కుటుంబాలకు చెందిన అమ్మాయిలకు డ్రగ్స్ అలవాటు చేయించి ఆపై వారితో సెక్స్‌లో పాల్గొని ఆ తర్వాత అవన్నీ వీడియోలుగా తీసి పెట్టుకున్నాడని తెలిసింది. వీటిలో అనేక మంది సంపన్న కుటుంబాలకు చెందిన వారికే అధికంగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. అదేవిధంగా బుల్లి తెర,వెండి తెరకు చెందిన అనేక మంది మహిళలు, అమ్మాయిల వీడియోలను వారి పేర్లతో కూడిన ఫోల్డర్లలో మస్తాన్‌సాయి హార్డ్‌డిస్క్‌లో పెట్టుకున్నాడు. అంతేకాకుండా కొంతమంది రాజకీయ ప్రముఖులకు చెందిన వీడియోలను సైతం సాయి హార్డ్ డిస్క్‌లో ఉన్నట్లు తెలిసింది. ఈ హార్డ్‌డిస్క్‌లో ఉన్న వారి చిత్రాలను చూపుతూ నిత్యం వీరిని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడేవారని తెలుస్తుంది.

ఇంజనీరింగ్ విద్యార్థి అదృశ్యం

ఘట్ కేసర్, ఫిబ్రవరి 14ః ఘట్‌కేసర్‌లో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఘట్‌కేసర్ ఇన్ స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల మేరకు ఘట్ కేసర్ మున్సిపాలిటీ బాలాజీనగర్ లో జనగాం జిల్లా బచ్చన్నపేటకు చెందిన దొమ్మాట రాజేశ్(20) మిత్రులు ధనుష్, వేణులతో కలిసి అద్దె గదిలో ఉంటు అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 12న ఉదయం గ్రామంలోని తన తమ్ముడితో ఫోన్ మాట్లాడి స్విచాఫ్ చేశాడు. ఆ తర్వాత ఎంతకీ ఫోన్ ఎత్తకపోవడంతో అతని తండ్రి సంజీవులు విచారణ చేయగా అదే రోజు రూమ్ నుండి వెళ్లిపోయినట్లు తోటి మిత్రులు తెలిపారు. స్థానికంగా, బంధు మిత్రుల వద్ద వెతికినా పలితం లేక పోవటంతో ఘట్ కేసర్ పోలీసులను శుక్రవారం ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అదృశ్యం అయిన విద్యార్థి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్కంపల్లి ఘటనపై ఆందోళన చెందొద్దు

జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): నల్గొండ జిల్లా పీఏ పల్లి మండలం పరిధిలోని అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను వేసినట్లు వస్తున్న వార్తలపై ఆందోళన చెందొద్దని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం రిజర్వాయర్ లో చనిపోయిన కోళ్లను స్థానికులు గుర్తించి వివిధ ప్రభుత్వ విభాగాలకు సమాచారం అందించడంతో జిల్లా యంత్రాంగంతో పాటు పోలీసు, రెవెన్యూ, జలమండలి అధికారులు అప్రమత్తమై స్థలాన్ని పరిశీలించారు. జలమండలి క్వాలిటీ అస్యూరెన్స్ అండ్ టెస్టింగ్ వింగ్ (క్యూఏటీ) అధికారులతో పాటు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), థర్డ్ పార్టీ లూసిడ్ సంస్థ కోదండపూర్ నీటి శుద్ధి కేంద్రాలను సందర్శించి నీటి నమూనాలను సేకరించారని అశోక్‌రెడ్డి తెలిపారు. వచ్చే వారం రోజుల పాటు ప్రతి గంటకూ నీటి ప్రమాణాలను పరీక్షిస్తామని వెల్లడించారు. సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్ – 10500–2012) ప్రమాణాల్ని పాటిస్తూ.. శాస్త్రీయంగా అన్ని జాగ్రత్తలనూ తీసుకుంటామని చెప్పారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతంగా షబ్బే బరాత్

పాతనగరంలో పర్యటించిన సీపీ సీవీ ఆనంద్

చార్మినార్, ఫిబ్రవరి 14: ముస్లిం సోదరులు అత్యంత పవిత్రమైనదిగా భావించే షబ్బే బరత్ సందర్భంగా పోలీసులు పాత నగరంలోని సున్నిత ప్రాంతాల్లో భారీ బందోబస్తు చర్యలను చేపట్టారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సున్నిత ప్రాంతాల్లో పోలీసు బలగాలను మోహరించారు. గురువారం రాత్రి నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకు పాత నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న శ్మశాన కేంద్రాల వద్ద తమ పూర్వీకుల సమాధులను ముస్లింలు సందర్శిస్తుంటారు. సమాధులపై పువ్వులు అర్పించి ప్రార్థనలు నిర్వహిస్తుంటారు. రంజాన్ పర్వదినానికి ముందుగా వచ్చే ఈ వేడుకలు ముస్లింలకు అత్యంత ప్రాధాన్యమైనవి. గతంలో కొన్ని సందర్భాల్లో చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా కలగాలని మోహరించి బందోబస్తును కొనసాగించారు. షబ్బే బరాత్ ను పురస్కరించుకొని నగర సీపీ సీవీ ఆనంద్ సౌత్ జోన్ డీసీపీ స్నేహ మిశ్రా ఇతర ఉన్నతాధికారులు గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు చార్మినార్ పోలీస్ స్టేషన్ లో ఉండి పరిస్థితిని పరిశీలించారు. సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు వేడుకలు కొనసాగే విధంగా పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పాత నగరంలో గంగాజమున తెహజీబ్ లాగా హిందూ ముస్లింలు కలిసిమెలిసి జీవనం సాగిస్తున్నారని సిపి తెలిపారు. ఒకరి ఉత్సవాల్లో మరొకరు భాగస్వాములవుతూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు.

ఐఫోన్ తో పరారీ

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 14: ఏడాది నుంచి పరిచయం ఉన్న ఓ వ్యక్తి అర్జంట్‌గా ఓ కాల్ చేసుకొని ఇస్తానంటూ ఓ మహిళ వద్ద నుంచి ఐఫోన్ తీసుకొని పారిపోయాడు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం కుత్బుల్లాపూర్ మండలం చంద్రగిరి నగర్‌లో నివాసం ఉంటున్న ఓ మహిళకు ఏడాది క్రితం ఇక్రమ్ ఖాన్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు తెలిసిన వారివద్ద ఉద్యోగం ఉందంటూ చెప్పడంతో ఈనెల 12న ఆమె బంజారాహిల్స్‌లోని హ్యాబిటేట్ కేఫ్ వద్దకు వచ్చింది. ఆమెతో మాట్లాడుతున్న క్రమంలో ఇక్రమ్‌ఖాన్ తాను అర్జెంట్ కాల్ చేసుకోవాల్సి ఉందంటూ ఆమె వద్దనుంచి ఐఫోన్ తీసుకున్నాడు. ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు నటించిన ఇక్రమ్‌ఖాన్ నడుచుకుంటూ ముందుకు వెళ్లి తిరిగి రాలేదు. మరుసటిరోజు మొత్తం అతడి ఫోన్ కోసం వేచి చూసినా లాభం లేకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 318(4), 303(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఒకరి మృతి

శామీర్‌పేట, ఫిబ్రవరి 14 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...శుక్రవారం మధ్యాహ్నం 3.45 గంటల ప్రాంతంలో మాసపాక పరశురాములు(39) మరో ముగ్గురు ఔటర్ రింగురోడ్డు 66వ కిలో మీటరు మైలు రాయి వద్ద కీసర వైపు నుంచి వస్తున్న కారు డ్రైవర్ మహరాష్ట్రకు చెందిన అశుతోష్ విశ్వాస్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ పరశురాములను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే చనిపోయాడు.

మెడలో విరిగిన కత్తి..

- మాటా మాటా పెరిగి మెడలో విరిగిన కత్తి..
- తలపై స్క్రూడ్రైవర్ పోటు
- చలానా తెచ్చిన గొడవ
- పరస్పరం దాడి- ఇద్దరికి గాయాలు
- మధురానగర్ లో కేసు నమోదు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 14: 1500 రూపాయల చలానా చెల్లించే విషయంలో మాటామాటా పెరిగి చివరికి ఒకరిపై ఒకరు తీవ్రంగా గాయపరుచుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం..రహ్మత్ నగర్ లో నివాసం ఉండే యాంధ్ర రామకృష్ణ (52) సినీరంగంలో మేకప్ మెన్ గా పనిచేస్తుంటాడు. హేమంత్, అజయ్ కుమార్ లతో కలిసి ఉండేవాడు. నెలరోజుల క్రితం క్యాబ్ డ్రైవర్ నూకరాజు షూటింగులో రామకృష్ణకు పరిచయమయ్యాడు. రెండు వారాల క్రితం రామకృష్ణ నూకరాజు ద్విచక్ర వాహనాన్ని తీసుకొని కూకట్ పల్లికి వెళ్ళాడు. మార్గమధ్యంలో బైక్ రాంగ్‌రూట్ లో రామకృష్ణ నడిపాడు. దాంతో నూకరాజు బైక్ కు జరిమానాగా రూ.1500 ఈ చలాన వచ్చింది. చలాన డబ్బు ఇవ్వాలని నూకరాజు పలుమార్లు రామకృష్ణని అడిగాడు. కాగా గురువారం సాయంత్రం నూకరాజు అతనితోపాటు కో డైరెక్టర్ నారాయణ రామకృష్ణ గదికి చేరుకొని అక్కడ మద్యం సేవించారు. అనంతరం తిరిగి డబ్బు విషయం రామకృష్ణను నూకరాజు నిలదీశాడు. ఎన్నిసార్లు అడిగినా ఆ డబ్బు ఇవ్వడం లేదన్న ఆవేశంలో రామకృష్ణ మెడపై గదిలో ఉన్న కత్తితో దాడి చేశాడు. కత్తి కొంత భాగం విరిగి మెడలో ఇరుక్కుపోయింది. ఆత్మరక్షణ కోసం రామకృష్ణ అక్కడున్న స్క్రూడ్రైవర్ తో నూకరాజు తలపై మోదాడు. గదిలో ఉన్న తోటి స్నేహితులు హేమంత్, అజయ్‌వారిని విడిపించి దవాఖానకు తరలించి పోలీసులకు సమాచారం అందించారు.బాధితుడు మేకప్ మెన్ రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గచ్చిబౌలి కాల్పుల ఘటనలో సిబ్బందికి రివార్డు

అభినందించిన సైబరాబాద్ సీపీ మహంతి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): గచ్చిబౌలి పబ్బులో కరుడుగట్టిన నేరగాడు జరిగిన కాల్పులను కూడా లెక్కచేయకుండానిందితుడిని పట్టుకుని, ధైర్య సాహసాలు ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుల్ ఎం.వెంకట్‌రెడ్డితో పాటు పలువురు పోలీసు సిబ్బందికి సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి అవార్డులు ప్రధానం చేసి, అభినందించారు. శుక్రవారం గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మహంతి విధినిర్వహణలో అంకితభావం, ధైర్య సాహసాలు ప్రదర్శించి, బుల్లెట్ గాయానికి గురైన 2003వ బ్యాచ్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ వెంకట్‌రెడ్డితో పాటు 2000వ బ్యాచ్‌కు చెందిన ప్రదీప్‌రెడ్డి, పి.వీరస్వామిలకు రివార్డులను అందచేశారు. మాదాపూర్ సీసీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెచ్‌సి వెంకటరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వీరస్వామిల బృందం పాతనేరస్తుడు బత్తుల ప్రభాకర్‌ను పట్టుకునేందుకు ఈనెల 1న గచ్చిబౌలిలోని ఒక పబ్బుపై దాడులు జరిపారు. పోలీసులను గమనించిన నిందితుడు వారిపై కాల్పులకు తెగబడ్డాడు. అయితే నిందితుడి కాల్పులను సైతం లెక్కచేయకుండా వెంట్‌రెడ్డితో పాటు ఇతర సిబ్బంది ఘరానా నేరగాడిని పట్టుకున్నారు. ఈ ఘటనలో వెంకట్‌రెడ్డి బుల్లెట్ గాయానికి గురైన విషయం తెలిసిందే. ఈ మేరకు మాదాపూస్ సీసీఎస్ బృందం విధినిర్వహణలో ప్రదర్శించిన ధైర్య సాహసాలను మెచ్చుకున్న సీపీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రివార్డు మేళలో భాగంగా విధినిర్వహణలో ప్రతిభ కనబర్చిన పలువురు పోలీసు సిబ్బందికి మెడల్స్ అందచేశారు.

సెలబ్రిటీ క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు

- ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు
- స్టేడియం పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న సెలబ్రిటీ క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. క్రికెట్ మ్యాచ్‌కు వచ్చే వారి కోసం పార్కింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. స్టేడియం పరిసరాలలో రాకపోకలు సాగించే వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ఉండేందుకు శుక్ర, శనివారాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 11.50 నిమిషాల వరకు ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ లిమిట్స్‌లో ఆంక్షలు కొనసాగుతాయన్నారు. ఈ నేపథ్యంలో చంగిచర్ల, బొడుప్పల్, ఫిర్జాదిగూడ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే భారీ వాహనాలు హెచ్ ఎండీఏ బాగ్‌హయత్ లేఔట్ మీదుగా నాగోల్ వైపు వెళ్లాలి. ఎల్బీనగర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలు నాగోల్ మెట్రో స్టేషన్ హెచ్ఎండీఏ లేఔట్ నుంచి బొడుప్పల్, చంగిచర్ల క్రాస్‌రోడ్డు వైపు వెళ్లాలి. తార్నాక నుంచి ఉప్పల్ వెళ్లే వాహనాలు హబ్సిగూడ క్రాస్ రోడ్డు నుంచి నాచారం, చర్లపల్లి వైపు వెళ్లాలి. రామంతాపూర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారుల స్ట్రీట్ నెం.8 మీదుగా హబ్సిగూడ క్రాస్ నుంచి నాచారం వైపు వెళ్లాలని సీపీ సూచించారు.

కెరీర్ కన్సల్టేజ్ వెబ్‌సైట్ ఆవిష్కరణ

మినిస్టర్ కెరీర్ కన్సల్టేజ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, కవ్వంపల్లి సత్యనారాయణ, కెరీర్ కన్సల్టేజ్ సీఈఓ మేనేని రోహిత్ రావు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 14(నమస్తే తెలంగాణ)ః సరికొత్త ఆలోచన విధానాలతో యువతను మేల్కొలిపే విధంగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు రూపొందించిన కెరియర్ కన్సల్టేజ్ ఎంతో అభినందనీయమని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మాదాపూర్‌లోని కెరీర్ కన్సల్టేజ్ సంస్థకు చెందిన ప్రధాన కార్యాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు కెరీరీ కన్సల్టేజ్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న చదువు భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలనే కాంక్షతో విదేశీ విద్యాభ్యాస రంగంలో నేటి యువతరానికి దిశానిర్దేశం చేస్తూ సరికొత్త ఆవిష్కరణలే ప్రధాన లక్ష్యంగా రోహిత్‌రావు ముందుకు సాగుతుండటం గొప్ప విషయమన్నారు. ఓ పక్క రాజకీయ నాయకుడిగా ప్రజలకు సేవలు అందిస్తూ మరో పక్క తనకున్న అవగాహన అనుభవాలను యువతరానికి అందించాలనే లక్ష్యం పలువురికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించాలనే తపన ఎంతగా ఉన్న సరైన గైడెన్స్ లేక సమయాన్ని వృథా చేస్తూ వారి విద్యాభ్యాసాన్ని మధ్యలోనే నిలిపివేసిన విద్యార్థులు ఎందరో ఉన్నారని కెరియర్ కన్సల్టేజ్ సీఈఓ మేనేని రోహిత్‌రావు అన్నారు. యువతీ యువకులకు సరైన సమయంలో విలువైన సలహాలతో కూడిన ప్రణాళిక అందించి విదేశీ విద్యారంగంలోని ముఖ్యమైన అంశాలను తెలియజేస్తూ ప్రపంచ దేశాల్లో వారికి సంబంధించిన అవకాశాలను అందించి వారి జీవితాలకు బంగారు బాటలు వేయడమే కెరియర్ కర్సల్టేజ్ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు సంస్థ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరేండ్ల వయసులో పారిపోయి..

- 25 ఏండ్లుగా కేరళ లోనే ఇటీవల అపస్మారక స్థితిలో ..
- పునరావాస కేంద్రంలో ఆశ్రయం
- హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించిన కేరళ పోలీసులు

పోలీసులు విడుదల చేసిన చిత్రం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 14 : మరుతండ్రి మందలించాడని ఆరేండ్ల వయస్సులో నగరం నుంచి కేరళకు వెళ్లిపోయిన ఓ బాలుడు పెరిగి పెద్దయ్యాడు. దాదాపుగా 25 ఏండ్లు ఆ పనీ ఈ పనీ చేసుకుంటూ రోజులు గడుపుతున్న అతను.. అనుకోని పరిస్థితుల్లో కేరళలోనే ఇటీవల అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అక్కడి పునరావాస కేంద్రంలో తిరిగి కోలుకొని తన చిన్ననాటి జ్ఞాపకాలన్నీ నెమరువేసుకుంటున్నాడు. ఈ వివరాలన్నింటినీ నమోదు చేసుకొని కేరళ పోలీసులు.. ఆ వ్యక్తి కుటుంబ సభ్యులను చేర్చేందుకు నగర పోలీసులకు సమాచారం అందించారు. కేరళ పోలీసులు అందించిన సమాచారం మేరకు పంజాగుట్ట డీఐ శ్రవణ్ కుమార్ వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన విక్కీ అనే వ్యక్తి తన ఆరేండ్ల వయస్సులో మారు తండ్రి మందలించడంతో స్టేషన్ కు చేరుకొని ఆగి ఉన్న రైలు ఎక్కాడు. కేరళకు చేరుకొని దొరికిన పనులు చేసుకుంటూ పెద్దయ్యాడు. ఇటీవల రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని కేరళా పోలీసులు రీహాబిలిటేషన్ సెంటర్ కు తరలించారు. అక్కడ తనకు గతం గుర్తుకు రాగా పోలీసులకు వివరాలు వెల్లడించాడు. తన పేరు విక్కీ అని, తల్లి రెండో వివాహం చేసున్నదని, అతను మందలించడం వల్లే కోపంతో రైలు ఎక్కి వెళ్లిపోయాయని తెలిపాడు. మొదటి తండ్రి పాల వ్యాపారం, తన తల్లి రెండో భర్త ఆటో రిక్షా నడిపిస్తుంటాడని, తల్లి పేరు గీత అని, అతని అక్కా, చెల్లెలు పూజా, భారతి ఉన్నారని పేర్కొన్నాడు. తన ఇంటి దగ్గర నాగదేవత గుడి, ఒక మసీదు ఉంటుందని, సమీపంలోనే తన నానమ్మ ఇల్లు కూడా ఉందని చెప్పుకొచ్చాడు. దీంతో పోలీసులు అతను చెప్పిన చిరునామా, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలుసుకునేందుకు ప్రత్యేక బృందాలతో వెతుకుతున్నారు. ఈ మేరకు అతని ఒరిజినల్ ఫొటోతో పాటు ఏఐతో రూపొందించిన చిన్నప్పటి ఫొటోను విడుదల చేశారు. ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని డీఐ తెలిపారు.

Think COMMERCE, Think MASTER MINDS
మాస్టర్‌మైండ్స్‌ను పాన్ ఇండియా సంస్థగా నిలిపిన ఫలితాలు
FEB 11 న ప్రకటించిన CMA INTER & CMA FINAL
ఫలితాలలో మొదటి 50 ర్యాంకులలో 30 ర్యాంకులు మావే
FEB 2025 CMA RESULTS
ALL INDIA 1st RANK — RISHAB OSTWAL R SRL NO. 321440
ALL INDIA 2nd RANK — L. VAGDHEVA SRL.NO. 315192
CMA INTER లో మా విద్యార్థులు సాధించిన 16 ర్యాంకులు
ALL INDIA 4,10,12,27,29,30,31,35, 37,38,42,42,45,47,50,50 Ranks
CMA FINAL లో మా విద్యార్థులు సాధించిన 14 ర్యాంకులు
ALL INDIA 1,2,5,11,13,15,21, 22,26,28,34,42,43,47 Ranks
సమానమైన మార్కులు వచ్చిన విద్యార్థులు అందరికీ ఒకే ర్యాంకు ప్రకటిస్తారని గమనించగలరు.
MASTER MINDS
CA • CMA • CS • MEC • CEC
GUNTUR | RAJAHMUNDRY | KURNOOL | VIZAG | NELLORE
HYDERABAD | VIJAYAWADA | TIRUPATHI
• GUNTUR • HYDERABAD • VIJAYAWADA • TIRUPATHI • VIZAG • NELLORE • RAJAHMUNDRY • KURNOOL
AP : 9885125001/03
TG : 9248733361/62
ఈ ప్రకటనలో ఏవైనా ముద్రణాదోషాలుంటే సహృదయంతో మార్చవలసిగా తీసుకురాగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, బీర్వాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్. NT-337308-All

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

LEAS